క్లుప్తంగా

ఈటలకు సన్మానం


ఈటలకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆచారి

ఆమనగల్లు: మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన ఈటల రాజేందర్‌ను శనివారం జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి సత్కరించారు. ఢిల్లీలో ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండయ్య, రఘునందన్ రెడ్డి ఉన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

టౌన్‌ప్లానింగ్ అధికారి శ్రీనివాసులు


నిర్మాణాన్ని కూల్చివేస్తున్న సిబ్బంది

తుర్కయంజాల్ : అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తప్పవని టౌన్‌ప్లానింగ్ అధికారి శ్రీనివాసులు హెచ్చరించారు. పురపాలక సంఘం పరిధి మన్నెగూడలోని ప్రముఖ్ టౌన్‌షిప్‌లో నిబంధనలకు విరుద్ధంగా రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని జీసీబీ సహాయంతో కూల్చివేయించారు. నిబంధనల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

అభివృద్ధికి సహకరించండి

సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి


ఆటా ప్రతినిధులతో గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: అమెరికాల్లో స్థిరపడిన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రవాస భారతీయులు సొంత ప్రాంతాల్లో అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి కోరారు. ఆటా–2024 వేడుకల నిర్వాహకుల ఆహ్వానం మేరకు, అమెరికా తెలుగుసంఘం ఆధ్వర్యంలో జార్జియా, అట్లాంటా వేదికగా ప్రారంభమైన 18వ ఆటా మహాసభలకు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి హాజరయ్యారు. వేడుకలలో భాగంగా లక్ష్మీనర్సింహారెడ్డి ప్రసంగిస్తూ, అమెరికాలో స్థిరపడిన రాష్టానికి చెందిన తెలుగు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, వ్యాపార రంగాలకు సంబంధించిన అంశాలలో తోడ్పాటునందించాలని కోరారు. నిరుపేదలకు చేయూతనందించాలని, పేద విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటునందించాలని కోరారు. ఆటా వేడుకల్లో పాల్గొనే అవకాశం కల్పించిన , ఆటా నిర్వాహకులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆటా ప్రతినిధులు కిశోర్‌గూడూరు, జయంత్ చల్లా, సుభాష్ కట్టిగుమ్మల, లక్ష్మణ్‌గూడూరు, ఆలే రామకృష్ణ, కిరణ్‌గూడూరు, అనిల్ బొధిరెడ్డి తదితరులు పాల్గొన్నట్లు ఆయన చెప్పారు.

కేసీఆర్‌ను కలిసిన ఉప్పల


మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన వెంకటేశ్

తలకొండపల్లి: మాజీ సీఎం కేసీఆర్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, జెడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేశ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శనివారం ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌ను కలసి నియోజకవర్గంపై చర్చించారు. బీఆర్ఎస్ పార్టీ కోసం పని చేసిన నాయకులు, కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ సీఎం కేసీఆర్ సూచించారు. ప్రతి పక్షాల కుట్రలు, కుతంత్రాలను ఎప్పటికప్పుడు ఎండగట్టి సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఏది ఏమైనా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, వారికి ఎల్లవేళల అందుబాటులో ఉండాలని మాజీ సీఎం సూచించినట్లు వెంకటేశ్ తెలిపారు.

నీట్ పరీక్ష నిర్వహణలో అవకతవకలు

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్

తుర్కయంజాల్: నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్షా ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ కోరారు. పరీక్షల్లో అనేక అవకతవకలు జరిగినట్లు తల్లిదండ్రులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

- ఎంఈఓ సర్దార్ నాయక్
- పలు గ్రామాల్లో బడిబాట కార్యక్రమం


తలకొండపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

తలకొండపల్లి: బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఎంఈఓ సర్దార్ నాయక్ అన్నారు. శనివారం తలకొండపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను విధిగా పాఠశాలలకు పంపించాలన్నారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు అందించడంతో పాటు, పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి, ఉపాధ్యాయులు ర్యాలీ చేశారు. పిమ్మట ఆయా గ్రామాల ఉపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎం ఝాన్సీ రాణి, జ్యోతి, రఘుమారెడ్డి, వెంకటయ్య, సరోజ, సీర్పీలు శేఖర్, విజయ్, కుమార్ పాల్గొన్నారు.

ఆదిబట్లలో బడిబాట

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని ఆదిబట్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశ్ పేర్కొన్నారు. శనివారం ఆదిబట్ల టౌన్‌లో చిన్నారులు ప్లకార్డులు పట్టుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

పిల్లలను బడిలో చేర్పించండి

మాడ్గుల: మండలంలోని దొడ్లపహాడ్‌లో శనివారం బడిబాట కార్యక్రమం ఏంఈఓ సర్దార్‌నాయక్ ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నుంచి గ్రామస్తులు, అధికారులు, విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పిస్తే ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలను అందించడమేగాక నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

యాచారంలో..

యాచారం: బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రైవేట్ పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ హాజరు శాతం పెంచేందుకు కృషి చేస్తున్నారు. మండల పరిధిలోని నందివనపర్తి, యాచారం, కుర్మిద్ద, గునుగల్, చింతుల్ల తదితర గ్రామాల్లో శనివారం ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు.


ఆదిబట్ల: ర్యాలీ నిర్వహిస్తున్న చిన్నారులు


మాడ్గుల: ర్యాలీలో పాల్గొన్న ఏంఈఓ సర్దార్‌నాయక్


యాచారం: ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆదిబట్లను ఆదర్శంగా తీర్చిదిద్దుతా


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న నిరంజన్‌రెడ్డి, కౌన్సిలర్లు

మున్సిపల్ ఛైర్మన్ నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని మున్సిపల్ ఛైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీలోని 2వ వార్డు వేదపూరి కాలనీలో రూ.7 లక్షలతో సీసీ రోడ్డు, 11వ వార్డులో బాలాజీ నగర్‌లో రూ.15లక్షలతో సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్లు కుంట్ల మౌనిక ఉదయ్‌పాల్‌రెడ్డి, మర్రి అర్చన రాంరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదిబట్ల మున్సిపాలిటీ పేరుకు చిన్నదే అయినా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిందన్నారు. ఏరోస్పేస్, టాటా కంపెనీలు, ఔవుటర్‌రింగ్‌రోడ్డు, టీసీఎస్ లాంటి సంస్థలకు నెలవుగా ఉందన్నారు. రియల్ ఎస్టేట్ రంగం ఇక్కడే అభివృద్ధి అవుతుందని చెప్పారు. బహుళజాతీ కంపెనీలు ఉన్న చోట పలు ప్రాంతాల నుంచి ప్రజలు వస్తున్నారని తెలిపారు. ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకొని బతుకుతున్నారని వారికి మౌళిక సదుపాయలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నమన్నారు. 15 వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అధికారులు నిరంతరం కాలనీల్లోని సమస్యలు తెలుసుకొని పరిష్కరించడానికి కృషి చే యాలని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కమాండ్ల యాదగిరి, ఏఈ వీరాంజనేయులు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, రామారావు, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణ, పాండుగౌడ్, ప్రవీణ్‌గౌడ్ ఉన్నారు.

కక్షిదారులు రాజీమార్గం ఎంచుకోవాలి

ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి

ఇబ్రహీంపట్నం: కక్షిదారులు పట్టింపులకు వెళ్లకుండా కేసుల పరిష్కారానికి రాజీమార్గం ఎంచుకోవాలని ఇబ్రహీంపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి పేర్కొన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ మెగాలోక్ అదాలత్‌ను ఇబ్రహీంపట్నం కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆయా కేసుల్లోని కక్షిదారులు రాజీపడితే ఇరువర్గాలకు సత్వర న్యాయం లభిస్తుందన్నారు. మానసిక ఆందోళన తగ్గడమేగాక సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. కాగా, లోక్ అదాలత్‌లో 2718 కేసులు పరిష్కారమయినట్లు వెల్లడించారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి

కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి యశ్వంత్‌సింగ్, న్యాయమూర్తి జయసింహా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వరలక్ష్మి, న్యాయవాదులు మాదన్న, నరేందర్‌లు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలను పరిష్కరించండి

వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య


సమావేశంలో మాట్లాడుతున్న జంగయ్య

కడ్తాల్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే, వికలాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, గీత కార్మికులకు రూ.4 వేల పింఛన్ పెంచి ఇస్తామని హామీ ఇచ్చింది. వెంటనే హామీని నిలబెట్టుకోవాలని, వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరునెలలైన, వికలాంగుల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వికలాంగులకు ఉచిత రవాణాతో పాటు వారి సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జూన్ 22న కడ్తాల్ మండల కేంద్రంలో రంగారెడ్డి జిల్లా వికలాంగుల సదస్సును నిర్వహించనున్నట్లు చెప్పారు. త్వరలోనే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో చలో హైదరాబాద్ కార్యక్రమం కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు చిట్టి రాజు, జిల్లా అధికార ప్రతినిధి యాచారం జంగయ్య, సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, నాయకులు జంగయ్య, నర్సింహ, మహ్మద్ సలీం పాల్గొన్నారు.

శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం


శ్రీనివాస్‌రెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

మాడ్గుల: కాంగ్రెస్ జిల్లా నాయకుడు సూదిని శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఎంచుకున్న రంగంలో మరింత అభివృద్ధి సాధించడంతో పాటు రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించి, ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

విద్యార్థికి అభినందనలు


నవ్యను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ తదితరులు

తలకొండపల్లి: నీట్‌లో సత్తాచాటిన విద్యార్థిని నవ్యను సన్మానించారు. మండలంలోని వెంకట్రావ్‌పేట్‌కు చెందిన చప్పిడి నవ్య ఇటీవల వెలువడిన వైద్య, విద్య నీట్ అర్హత పరీక్షల్లో 720 మార్కులకు గాను, 637 మార్కులు సాధించి సత్తా చాటింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు నవ్యను సన్మానించి అభినందనలు తెలిపారు. శనివారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కంచె హైమావతి రమేష్ దంపతులు శాలువాలతో ఆమె సన్మానించారు. అలాగే, బీజేపీ సీనియర్ నాయకులు మహేశ్ నవ్యను సన్మానించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, భరత్, ఆనంద్, శివ, రాజు, పాండు రంగయ్య, లింగం, ఐలయ్య, ఎల్లయ్య, విష్ణు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న విజయంపై సంబరాలు


టపాసులు పేల్చుతున్న నాయకులు

కడ్తాల్: నల్గొండ–వరంగల్–ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా ఘన విజయం సాధించడంపై శనివారం మండల కేంద్రంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం– హైదరాబాద్ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి, టపాసులు పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ప్రజల పక్షాన అనేక సంవత్సరాలుగా ఉద్యమిస్తున్న తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా విజయం సాధించడం సంతోషమని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జగన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, జిల్లా నాయకులు భాస్కర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, నాయకులు లక్ష్మయ్య, రాంచందర్‌నాయక్, మల్లేశ్‌గౌడ్, జహంగీర్‌అలీ, సత్యం, రాజేందర్, అశోక్ ఉన్నారు.

గురునానక్‌లో వర్చువల్ విస్టా 1.0


విద్యార్థులకు నగదు పురస్కారం అందజేస్తున్న నిర్వాహకులు

ఇబ్రహీంపట్నం: వర్చువల్ విస్టా 1.0 అనే అంశంపై జాతీయ స్థాయి ఆన్‌లైన్ ప్రాజెక్ట్ పోటీలను ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విద్యాసంస్థలో శనివారం నిర్వహించారు. జాతీయ స్థాయిలో విద్యార్థుల ప్రతిభ పాటవాలను ఒకే వేదిక మీదుకు తీసుకురావడం దీని ముఖ్య ఉద్దేశంగా ప్రతినిధులు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 146 జట్లకు సంబంధించి 400 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. విద్యార్థులు సమర్పించిన ప్రాజెక్టులను నూతన ఆవిష్కరణలను పరిశీలించి నగదు పురస్కారాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. మన రాష్ట్రంలోని అనురాగ్ విశ్వ విద్యాలయం విద్యార్థులు కార్తీక్‌రావు, వేణుగోపాల్, సాహితీరెడ్డి, చరితారెడ్డిల బృందం ప్రథమ స్థానంలో నిలిచి రూ. 21,100 నగదు, తమిళనాడు రాష్ట్రంలోని రాజ్యలక్ష్మి ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన షాన్ ఓర్లాండో, ఎం శివాని, ఎస్ఆర్, సారథి బృందం ద్వితీయ స్థానంలో నిలిచి రూ. 11,100 నగదు, మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అక్రోపోలీస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్‌కు చెందిన సాక్షిరాత్, విహాన్ విజయవర్గీయా, అదితి జింగ్రే, ఇలా జోషిలతో కూడిన బృందం తృతీయ స్థానం సాధించి రూ.5.500ల నగదు పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. కార్యక్రమంలో ప్రొ.కృతికా సూత్రవే, డా.మౌస్మి అజయ్‌చౌరాసియా, ఐఈఈఈ హైదరాబాద్ కార్యదర్శి డా.ఎం ఏ జబ్బార్, టీసీఎస్ డెలివరీ మేనేజర్ కపిల్‌కుమార్, క్యాప్‌జెమినీ సైబర్ సెక్యూరిటీ మేనేజర్ అర్జున్, డైరెక్టర్ వెంకట్‌రావుతోపాటు గురునానక్ విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సీజీఆర్ ఛైర్‌పర్సన్ లీలాలక్ష్మారెడ్డి

కడ్తాల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతోందని కౌన్సిల్‌ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చెర్‌పర్సన్ లీలాలక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధిలోని అన్మాస్‌పల్లి వీరాంజనేయస్వామి ఆలయంలో శనివారం హనుమాన్ పూజలు జరిపారు. ఈ సందర్భంగా స్వామివారికి ఫల పంచామృత అభిషేకం, అలంకరణ, పత్రిపూజ, హనుమాన్ చాలీసా పారాయణం, సత్యనారాయణ స్వామివ్రతం, మంగళహారతి, హోమ పూజలు, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లీలాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సన్మార్గంలో పయనించాలని సూచించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పారిశ్రామికావేత్తలు లక్ష్మారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, భాస్కర్‌రెడ్డి, లక్ష్మయ్య, సత్యం, శేఖర్, ప్రభులింగం, శంకర్, జగన్‌గౌడ్ ఉన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం


రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఆమనగల్లు: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, మాజీ అధ్యక్షుడు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షుడు మానయ్యలు అన్నారు. శనివారం గృహజ్యోతి పథకం అమలు నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు కృష్ణనాయక్, ఫరీద్, అలీం, శేఖర్‌గౌడ్, ఖాదర్, రాజు, మహేశ్, శ్రీశైలం, శ్రీకాంత్, మల్లయ్య, శివలింగం, రామకృష్ణ, పరమేశ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

కడ్తాల్: రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన సాగుతతోందని జిల్లా ఎంపీటీసీల సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియడంతో, ఆరు గ్యారంటీలలో భాగంగా, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ పథకాలు అమలైన నేపథ్యంలో పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేనకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎంపీటీసీల సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాపాలనలో ప్రజా సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఆరుగ్యారంటీల్లో గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు అమలు జరుగుతాయని తెలిపారు. అర్హత ఉండి ఎవరైన పథకాలకు దరఖాస్తు చేసుకోకుంటే, మండల కేంద్రంలోని కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, జిల్లా నాయకులు భాస్కర్‌రెడ్డి, నాయకులు లక్ష్మయ్య, మల్లేశ్‌గౌడ్, అశోక్, రాంచందర్, బాలరాజ్, జహంగీర్‌అలీ, సత్యం, క్యామశేఖర్, మల్లయ్య, శంకర్, రాజేశ్, శ్రీశైలం, రాజేందర్, భానుకిరణ్, శ్రీకాంత్, రవి, ఇమ్రాన్‌బాబా, విజయ్, రామకృష్ణ, రంగా, లక్ష్మణ్, మహేశ్, శ్రీను, చందు తదితరులు ఉన్నారు.

మృగశిర కార్తె.. చేపలకు భలే డిమాండ్


చింతపట్ల లక్ష్మణ్ చెరువులో పట్టిన చేపలు


ఇబ్రహీంపట్నంలో చేపలను ముక్కలుగా కట్ చేస్తున్న మహిళలు

మాల్, యాచారం కేంద్రాల్లో విక్రయాలు

యాచారం: మృగశిర కార్తె సందర్భంగా శనివారం చేపలకు భలే డిమాండ్ ఏర్పడింది. మండలంలోని చింతపట్ల లక్ష్మణ్ చెరువులో గ్రామానికి చెందిన ముదిరాజులు చేపలను పట్టి స్థానికంగా విక్రయాలు జరిపారు. మాల్, యాచారం మార్కెట్‌లో నాగార్జునసాగర్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల నుంచి చేపలను తెచ్చి అమ్మకాలు జరిపారు. కొర్రమీను కిలో రూ.1,500, బొచ్చా, రవ్వ కిలో రూ. 300, ఇతర పలు రకాల చేపలను కిలో రూ. 250కిపైగా విక్రయించారు. మృగశిర కార్తె రోజు చేపలను తింటే వర్షాలు కురిసే సమయాల్లో చలి ఉండదని, చలికాలంలో వేడిమి ఉంటుందని ప్రజలకు ఎంతో నమ్మకం. అందువల్లే మృగశిరా కార్తె రోజు ప్రజలు చేపలను తినడానికి ఎంతో ఆసక్తి చూపుతారు. ప్రజలు ధరలను లెక్కచేయకుండా కొనుగోలు చేస్తారు. మాల్, యాచారం కేంద్రాల్లో లక్షల రూపాయాల వ్యాపారం జరిగింది.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
బి. కిరణ్‌కుమార్
9912220386